# ఆక్షేపణ


**— పడాల రాములు**

ఇదిగో ఇది యిరానీ హోటల్.
అదిగో అది మస్జిద్.
—చాయ్‌కోసమేనా మీ చింత?
పుష్కలంగా ఉన్నది మా చెంత—
శబ్దం వినపడకండా చెవులు మూసీ,
'అల్లాహో అక్బర్...'
భక్తిప్రపత్తుల్తో నమాజు చేసీ
కిర్ర కుర్చీ మాటకి కరువై, నేనొంటరినై.
వెయిటింగ్, నిరీక్షణ లిటరరీ ఫ్రెండ్స్ 'వాళ్ళు!'
ఒంటిగంట గడియారంలో—
అరగంట పడిగాపు, లేటు.
—నువ్వెక్కవలసిన రైలు
ఒక జీవితకాలం లేటు—
సర్వరుడు ప్రత్యక్షం.
"యేక్ గరమ్ చాయ్ లావ్"
పక్క టేబిల్ విమర్శలు పాఠ్య గ్రంథాలపై,
విసుర్లు ప్రధానోపాధ్యాయుడిపై. 'టీ'చరులు.
"నీ కాల్మొక్త దొరా! నా మొగుడు బీమారయి ఉస్మాన్ దవాఖాండ్ల షెరీకయిండు నేను బువ్వ దిని రొండొద్దులాయె చారాన పైసలియ్యి బాంచెన్. 'ఛా' తాగిపోత"

"ఏయ్ బద్మాష్! లాత్ మారూంగా. ఛల్ బాహర్—" గల్లాపెట్టె ఉరుములు. ముష్టి భయం బయటికి.
బెగ్గర్స్!
బాహాటంగా అడుక్కునేవాళ్ళు? యస్.
ఓట్లడిగే నాయకులు? నో...
...సన్మానాలు అభిలషించే 'కళా'కారులు? నో...నో...
గరమ్ చాయ్. చప్పరింత నాలిక వెగటుగా.
సిగరెట్ పొగ గుండెనిండా ఉఫ్...
—రిలాక్స్! హేవ్ ఎ చార్మినార్—
నైజాం నవాబుల గత వైభవ చిహ్నం ఫ్యూడల్ రహస్యాల్ని దాచుకున్న పుండ్రేక్షు కోదండం ఓల్డ్ సిటీ
—ముసలి నక్కకు రాచరికంబు దక్కునే?—
డామ్ సిటీ. సినీ ఫీల్డ్‌లో కుక్కచావు ఆ'స్థానం'లో నక్కబతుకు.
పదధ్వని.
నుదుట ఎర్రటిబొట్టు, ఎక్కుపెట్టిన మీసం, కుడిచేతికి ఇనప కడియం, మెళ్ళో తాయెత్తు, హిప్పీ క్రాఫ్స్
ఓహ్! హిప్పీ. హిప్ హిప్ హుర్రే!

—హరే రామ హరే కృష్ణ—
ఛరస్. యా ఎల్ఎస్‌డి యా యా. మార్జువానా. యస్. పాట్. యస్‌యస్.
కిక్. ఉఁ
—ఉయ్ వాంట్ థ్రిల్. ఎక్సయిట్‌మెంట్. సెన్సేషన్
అవర్ లైఫ్ ఈజ్ మెంట్ ఫర్ ఎంజాయ్‌మెంట్—
ఫక్. ఊఁ
"యాహూ...:" "యురేకా..."
స్ట్రికింగ్. ఆఁ...ఆఁ...ఆఁ...ఆఁ...ఆఁ..., ఆఁ...
'ఫ్రెండ్లీ సజెషన్. యూ ఆల్ బెటర్ గో అండ్ లివ్ ఇన్ ఎ ఫారెస్ట్'.
అడవి, గుహలు, చెట్ల వేడి నిట్టూర్పులు, కొండల వడగాడ్పులు, గుట్టల గుసగుసలు, లోయల నసనసలు
పహరాలో తూర్పుగాలి.
—అలజడి మా జీవితం
ఆందోళన మా ఊపిరి
తిరుగుబాటు మా వేదాంతం—
బందూకులు, గండ్రగొడ్డళ్ళు, రెడ్ బుక్స్, రెడ్డిష్ లుక్స్
—ఒక్కటే దారి
అదే చారుమజుందారి—
చాకులు యువకులు, బాకులు యువతులు.
—యువతరం శిరమెత్తితే లోకమే మారిపోదా?
నవతరం గళమెత్తితే నాకమే దిగి రాదా?—
కామ్రేడ్స్ పైకెత్తిన పిడికిళ్ళు రెడ్ శాల్యూట్.
—ఇంక్విలాబ్ జిందాబాద్—
—ఛైర్మన్ మావో జిందాబాద్—
లాంగ్ మార్చ్.
—వర్గ శత్రువులారా! ఖబడ్దార్! ఖడేరావ్!—
తుపాకీల కూత, గండ్రగొడ్డళ్ళ మోత
రక్తపు మడుగులు, నెత్తుటి వరదల్
వ్రేలాడిన తలలు, మొలిచిన మొండాల్
—హింస నటన
ధ్వంస రచన—
'గో ఎహెడ్!'
అదే కిర్ర కుర్చీ, పిరుదులు నొప్పి, శిక్ష, గడియారం తాబేటి నడక పది నిమిషాలు ఇంకా నేనొంటరినై, మాటలాడే మనిషి కరువై, వళ్ళు మంట, ఇంకో సిగరెట్ బలి.
వెనుక టేబిల్ మాటలు మాటలా అవి? కావు, బూతుల మూటలు
"అరె రెడ్డీ! ఈ తురక లంజాకొడుకులు

లంచాలుతిని లక్షలు ఆర్జించేడు. అతని భార్య అందకత్తె. అహంకారి పైగా సెక్స్‌మేనియాక్. ధనసంపాదనే తన జీవితధ్యేయమన్నట్లుగా ప్రవర్తించే రాజారావ్ భార్యని నిర్లక్ష్యం చేస్తూంటాడు. ఆమెనౌకరుకుర్రాడుతో



తినేదేమో మన తిండి. పాడేదేమో పాకిస్తాన్ పాట"

"ఒరే రావ్! నిన్న మహంకాళి జాతరకాడ గీ ముసల్మాన్ ఛాక్రావులు గడ్‌బడ్ జేసిన్రట!"

"విన్నావురా గౌడ్? ఇయ్యాల బోనాలను దొందలవెడ్తమన్నరట!"

"నిజమేరా సెట్టి! గండ దీపాలను మోరీలల్ల గుమ్మతమన్నరట!"

"ఆయ్. మనం గాజుల్తొడుక్కొని, హిజ్రాల్క ఊరికంటు మనుకున్నరేమో? హు లష్మీలు...బోనాల జులూస్ వచ్చే యాల్లయింది. మన వ్యాయామ్‌శాలకాడికి వోయి మనోల్లకు చెప్పుదాం. గిప్పుడైతే గ్యాంగ్ మొత్తముంటదాడ. లేవుండిరా"

గుండె ఝల్...మనసు 'డల్'.

"అలకించు సోదరా! సునోభాయ్! హియర్ బ్రదర్"

–మనది అందమైన హైదరా'బాధ'.

మనకి అసలే కాస్ట్ ఆఫ్ లివింగ్ 'హైడ్రా' బాధ.

పైగా ఈ కొట్లాటల, కొట్లాటల'హెడ్' బాధ. య్యా...క్...థూ!

అరటి తొక్క.

-చిన్నచిన్న బాటసారులున్నారు జాగ్రత్త!

ఆర్.టి.సి. బస్సువెర్ల చావుకేక...ప్చ...ప్చ...మున్సిపల్? నోప్యాగస్.

–మనది ఎంతో సుందరమైన నగరం.

పరిశుభ్రంగా ఉంచాలి మనమందరం.

రేడియో...బుర్ర్ర్...ఓంకార నాదాను సంధానమౌ...బుర్ర్ర్......

హమ్! హరబోయ్ హఫ్. రెడీ పేరడీ. ఫీంకార నాదానుసంధానమౌ గానమే భీకరాభరణము...

బుర్ర్ర్... జీనా యహా! మర్ నా యహా! ఇస్కే శివాజనాకహా?' సాంగ్ కంటిన్యూయేషన్. పార్షియాలిటీ.

ఛీ! ఛీ!! థా! థా!!

అడుగుల చప్పుడు.

రూమీటోపీ, కుర్తా, షేర్వానీ, చుడీదార్, పైజామా, పిల్లిగెడ్డం.

"పాంచ్ బాయ్‌లావ్"

"కైకూరే? తీన్ బస్ హోతా"

"అబ్ బోల్ దియానారే!"

"అబ్ నకో బోలో"

"ఉనో లారా"

"జాన్ దేవ్"

కప్స్ అండ్ లిప్స్ కిస్సింగ్.

అదే కర్ర కుర్చీ. కాళ్ళు తిమ్మిరి, ఇంకా నేనొంటరినై, మాటలాడే మనిషి కరువై అశాంతి అసహనం, గడియారం పీతనడక మరో ఆరు నిమిషాలు. రారు. వాళ్ళెప్పుడప్పు రారు. ఘోరం ఇదే ఇదే. మరో సిగరెట్ ఆహుతి.

దిక్కూచి. ది లార్జెస్ట్ సర్క్యులేటెడ్ తెలుగు డైలీ. జూలై...1981...

——పదేళ్ళలో పేదరికం నిర్మూలన. ప్రధాని ఉద్ఘాటన–ఎండ్రిన్ తాగి దుర్మరణం పాలయిన కుటుంబం, అస్సాం చర్చలు విఫలం, పోలీస్ స్టేషన్‌లో మరో మహిళ మానభంగం–అసెంబ్లీలో రభస–దర్యాప్తుకు ప్రభుత్వం తిరస్కృతి-ప్రతిపక్షాల వాకౌట్–కార్మికుల నిరవధిక సమ్మె:

ఫ్యాక్టరీ లాకౌట్-హరిజనుడి హత్య. నిరుద్యోగి ఆత్మహత్య-బ్రిడ్జి కూలి ఐదు ంరి మరణం-కట్న పిశాచికి బాలమణి బలి-రైతుపట్ల ప్రభుత్వం చిన్నచూపు-నిత్యావసర వస్తువుల ధరలు పెరుగు దల-లంచం పట్టిన ఉద్యోగి సస్పెన్షన్-ఎన్ కౌంటర్‌లో నలుగురు నక్సలైట్ల మృతి-నేడే నగరానికి సత్యసాయి రాక-పలువురి ప్రాణాలను బలిగొన్న కల్తీసారా-ప్రధానికి అసమ్మతి వర్గం ఫిర్యాదు-పత్రికలు, ప్రతిపక్షాలు కుమ్మక్కయి గద్దెదింపాలని చూస్తున్నాయి : ముఖ్యమంత్రి ఆరోపణ...

ఛట్ !

వాన్సెన్స్. హారిబుల్, హెల్.

-పొగడరా నీ తల్లి భూమి భారతిని

లేరురా మనవంటి పౌరులింకెందు ?

ఎగ్జాట్లీ కరెక్ట్. మన్ను తిన్నపాము, దూడూ ంసవన్న. జోజో, బజ్జో

గోడమీద నియంత బొమ్మ. సమ్మోహన కోసం.

గత ఎన్నిక(ల)లు. ఫీనిక్స్.

రాక్షసీ నీ పేరు ?

హిపోక్రసీ. బ్యూరోక్రసీ, నెపోటిజమ్, రెడ్ టేపిజమ్...

మానసిక సుఖవ్యాధులకి గురై తీపులు తీసుకుంటున్న యువకులు, నాగరికుల కార్మికులు, కర్షకులు.

'మధనపడే మేధావులారా ! ఇకనైనా లేవండి సార్'

ప్లీజ్ ! ఎడ్యుకేట్ 'దెమ్ !'

-బుల్లెట్‌కన్న బ్యాలెట్ మిన్న-

-దేశ్ బచావో !-

"హల్లో గురూ" విష్

నాలుగు ట్యూబ్‌లైట్ మొహాలు.

"శత సహస్ర నమస్సులు. సుస్వాగత సుమాంజలులు"-నేను.

"అహ్హహ్హ...హ్హా..." నవ్వుల వర్షం. హర్షం.

శాటన్ చుట్టు అనుచరుల్లా వాళ్ళు.

కరిగిన బోర్‌డమ్. విరిగిన ఫ్రస్ట్రేషన్ సడలిన టెన్షన్. నిలిచిన థింకింగ్ అణువణువునా స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్ !

"సర్వర్ ! పాంచ్ గరమ్ చాయ్ లావ్ జల్దీ" -నేను

కడుపుల్లో చాయ్ గరమ్. చేతుల్లో సిగరెట్స్ హజమ్.

"మైడియర్ ఫ్రెండ్స్. కాస్త లేటయినా అనుకున్న ప్రకారం అందరం కలిసాం. వెరీ గ్లాడ్ ఇహ వరసగా కథలు విన్పించండి" చంద్ర.

"మీరందరూ నన్ను క్షమించాలి. ప్రస్తుతం నేను థీమ్ వేటలో వున్నా"-నేను.

"ఓ.కె. ఫస్ట్ ఛాన్స్ నాది. విశాఖపట్నం. ఓ చౌకబారు వేశ్య. నడివయస్సు. నాలుగు రోజుల్నుంచీ బేరాల్లేవు. రెండ్రోజుల్నుంచీ తిండిలేదు హార్బర్‌లో షిప్-నలుగురు నీగ్రోలు ఆ వేశ్య. బతుకు తెల్లారింది" శ్రీనివాసరావు.

"ఫైన్. ఫస్ట్‌ప్రైజ్ మీదే"-నేను.

సెకెండ్ ఛాన్సు నాకు" రాజారావ్ కమర్షల్ టాక్స్ ఆఫీసరు.



## గొప్పవాళ్ళు

"అబ్రహాం లింకన్ వీధి దీపాల్కింద చదువుకుని అంత గొప్పవాడయ్యాడు... తెల్సా ?" అన్నారు మాస్టారు రఘుతో.

"మేం అంత గొప్పవాళ్ళమవడానికి మా వీధికి లైట్లు లేవుగా..." అన్నాడు రఘు వెంటనే.

-వి. బి. నరసింహారెడ్డి (గుంటూరు)

లంచాలుతిని లక్షలు ఆర్జించేడు. అతని భార్య అందగత్తె అహంకారి పైగా సెక్స్‌మేనియాక్. ధనసంపాదనే తన జీవితధ్యేయమన్నట్లుగా ప్రవర్తించే రాజారావ్ భార్యని నిర్లక్ష్యం చేస్తుంటాడు. ఆమె నౌఖరు కుర్రాడితో కామ విలాసాలు తీర్చుకుంటూ వుంటుంది ఒకరోజు వీళ్ళిద్దరూ బెడ్‌రూమ్‌లో మాంచి రసకందాయంలో వున్నప్పుడు రాజారావు చూస్తాడు. ఆగ్రహోద్రగుడైపోయి యిద్దరినీ బాగాతిట్టి, కొట్టి, రేపేడె వోర్స్‌కి అప్లై చేస్తానని భార్యతోచెప్పి బార్‌కెళతాడు. ఆర్రాత్రి పూటుగా తాగొచ్చిన రాజారావుని అతని భార్య, నౌఖరు కుర్రాడు కలిసి హత్యచేసేస్తారు. ఈ కథని చైతన్య స్రవంతి టెక్నిక్‌లో రాద్దామనుకుంటున్నాను"—శివాజీ

"అద్భుతంగా వుంటుంది. రా సే సె య్. సెకెండ్ ప్రైజ్ ష్యూర్"-నేను.

"థర్డ్‌ఛాన్స్ నేను తీసుకుంటున్నాను. ఓఊళ్లో ఓ బడా భూస్వాముంటాడు. అన్యాయాలు, అక్రమాలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు చేస్తుంటాడు. చేయిస్తు-టాడు. చివరికి సింగి అనే సివంగిలాంటి యువతి చేతిలో దుర్మరణం పాలవుతాడు. ఈ కథని తెలంగాణా మాండలికంలో రాస్తున్నాను"-సురేందర్‌రెడ్డి.

"గుడ్ అయిడియా. ఎడిటర్లు మాండలికాలకి తెగప్రిఫరెన్స్ యిస్తున్నారీమధ్య. మూడో బహుమతి నీదే ?"-నేను.


"ఐతే ఉడ్‌బి కన్సొలేషన్‌ప్రైజ్ విన్నర్‌గాణ్ణి నేనే అన్నమాట"-మహేశ్వర్ నవ్వు.

"అన్నమాటేమిటి ? నైరోజుల్లో నిజం అవబోతూ ఉన్నమాట కారీఅన్"-నేను.

"మిత్రులంతా థీమ్స్ మాత్రమే చెప్పారు

ఎక్స్‌రే

-తుమ్మలపల్లి శివప్రసాద్



నేను కథేరాసి పట్టుకొచ్చా. ఓపికగా వింటారని ఆశిస్తున్నాను. దయచేసి మధ్యలో డిస్టర్బ్ చెయ్యొద్దని మనవిచేస్తున్నాను"—మహేశ్వర్ కాయితాలకట్టవిప్పి చదవబోతూండగా...

"డుమ్ డుమ్ కాయ్ డుమాయ్ డుమాయ్"

పీపీ...పీపీ...పీపీ...పీపీ...పీపీ...

డప్పుల చప్పుడు. సన్నాయిల నొక్కులు.

అరుపులు. ఈలలు. కేకలు. కూకలు.

యాంగ్జయిటీ! క్యూరియాసిటీ! కౌంటర్‌లో బిల్ అందర్ రం బైటకి.

ఆడవాళ్ళు! తలలు!! బోనాలు!!!

మగవాళ్ళు! చేతులు!! గండాదీపాలు!!!

డాన్స్‌లు. నృత్యాలు. ఊగులాట. తూగులాట. దస్తీల ఎగుర్లాట. నోళ్ళ ఈలపాట.

వాంటెడ్ సిగరెట్.

అటుచూస్తే మల్లేష్ కిళ్ళీకొట్టు.

ఇటుచూస్తే నజీర్ పాన్‌షాపు.

అటా? యిటా?

ఎటు నేను?

వన్ రుపీ అటు. చేతిలో సిగరెట్ పాకెట్. పక్షపాతమా? మానసికవాతమా?

సరిగ్గా మస్జిద్ ఎదురుగా. ఊరేగింపు. జులూస్.

డప్పుమ్రోత ఆగకండా. సన్నాయి కూత ఆపకండా.

"దేఖ్ రే ఖాదర్! సాలే మస్జిద్ కే సామ్నే ఆవాజ్ కర్ రారే! బంద్ కరో బోలో. జావ్"—కుర్తా.

రూమీటోపీ పరుగు.

"గాండ్ బర్‌గయా మాదర్‌చోద్ లోంకో"—షేర్వానీ.

"యేక్ లాత్‌మారేతో సీదాహోతా"—చుడీదార్ పైజామా.

"మై తాలింఖానాతక్ జాకర్ దోస్తోంకో బులాకే లాతాహూ"—పిల్లిగెడ్డం.

శ్రావ్య కంఠ. జానపదగీతం.

నెత్తిమీద బోనాలు.

సేత గండదీపాలు.

కరుణించి కాపాడవే.

ఓ తల్లీ! ఉజిలీ మాంకాళీ!

మాయమ్మా! ఉజిలీ మాంకాళీ!!

హాయ్. హాయ్. హాయ్. హయ్. హయ్, హయ్.


"ఓ భయ్! జర ఆగుండ్రి. డపిల్ షెనాయ్ ఆపుండ్రి. తోడా బాత్ యినుండ్రి"—రూమీటోపీ కేకలు.

గీతం గొంతుక తెగింది. డప్పుల, సన్నాయిల ఊపరి ఆగింది.

"సునో భాయియో! గీడ మజీదుంది. దానెదురుంగ ఆవాజ్ జేస్తే అల్లాకు అవుమాన్ జేసినట్ల, అల్లాకు గుస్సా తెప్పించినట్ల. మజీదు ముందట ఆవాజ్ బంద్‌జేసి మజీదు దాటినంక శురు జెయ్యుండ్రి"—రూమీటోపీ.

---

కంగారు —జయబాబు






## గట్టిబొమ్మ

ఎటువంటి బొమ్మని కొని ఇచ్చినా... క్షణంలో దాన్ని విరగగొట్టేసి పాడు చేస్తాడు రాము. విసుగుపుట్టిన రామూ తండ్రి, ఆ రోజు ఎంతో గట్టిగా...విరగడానికి వీలు పడని ఓ బొమ్మని ప్రెజెంట్ చేశాడు రామూకు. మర్నాటికల్లా... తన దగ్గర మిగిలి ఉన్న బొమ్మల్ని ఆ గట్టి బొమ్మతో విరగగొట్టేసి రికార్డును సృష్టించాడు రాము.

—గురు (హైద్రాబాద్)

---

"మీ పీర్ల పండగనాడు మా గుడిముందట ఢోలక్ బజాయించుడు మీరేంటికి బంద్‌జెయ్యరు; ధూలా లొల్లి మీరేంటికిబంద్‌జెయ్యరు? మాదేవున్ని అవుమానంజేసినట్లగాదనుకున్నారా? మా దేవునికి కోపం రాదనుకున్నరా?"—ఎర్రబొట్టు.

"మాకు సెప్పనీకి నువ్వోనివిరా?"—ఇనప కడియం.

"ఫోబే! మేము ఆవాజ్ బంద్ జెయ్యనే జెయ్యం. ఎవన్తోని సెప్పుకుంటవో సెప్పుకో. యేంజేస్కుంటవో చేస్కోఫో ఈడికెల్లి"—తాయెత్తు.

"అచ్చా నహీ రహతా"—రూమీటోపీ,

"వో బాత్ బోల్‌నేకో తుమ్ కోన్‌రే భోషిడికే?"—ఎక్కుపెట్టిన మీసం.

"సీదా బాత్‌కరో"—రూమీటోపీ.

"నఖ్రాల్ జేస్తాండు. తన్నుండ్రి గాడ్దికొడుకును బొక్కలిర్గానె"—అరుపు.

"లావు నీల్గుతాండు. గుద్దుండ్రి లఫ్డికొడుకును నెత్తురుగక్కాలి"—గాండ్రింపు.

తప్. తప్. తప్...గుభీ. గుభీ. గుభీ.తన్నులు గుద్దులు.

"అల్లా...యాఅల్లా...ఆ...ఓ...తోబా... మాప్‌కరో...మత్‌మారో"—రూమీటోపీ ఆర్త నాదాలు.

చురకత్తి. కడుపు. కస్స్...! చావుకేక.

హత్య. ఖూనీ. మర్డర్.

నెత్తి మీద బోనాలు. రోడ్ మీద. గండా దీపాలు ఫుట్‌పాత్ మీద పిల్లలు. పెద్దలు స్త్రీలు పురుషులు.



## కాసులు

"మీ అబ్బాయి రెండు బంగారు కాసులు మింగేశాడన్నావు, ఆపరేషన్ చేస్తే ఒకటే దొరికింది, రెండోది కనపడ్డంలేదు..." అన్నాడు డా. దామోదరం.

"అసలువాడు మింగింది ఒకటేనండి, ఒకటే అంటే మీరు అసలులేదంటారనీ..." అన్నాడు పేషెంటు తండ్రి అప్పల నరసయ్య.

—టి. రాంబాబు (విస్సాకోడేరు)

పరుగు. ఉరుకు. పరుగో. పరుగు. ఉరుకో ఉరుకు. భాగ్. అరెభాగ్. భాగో భాగ్.

సేట్‌జీల, ప్రొప్రయిటర్ల షెడల మీద విరుగుతున్న గూండాల, దాదాల లాఠీలు. గల్లాపెట్టెల క్యాష్ కౌంటర్ల లూటీలు.

బంద్. హోటళ్ళ సర్వీస్ బంద్. షాపుల షట్టర్స్ బంద్. థియేటర్ల గేట్లు బంద్. స్కూళ్ళ నోళ్ళు బంద్. జిల్ జిల్ బంద్. చల్ చల్ బంద్.

గల్లీ యోంసే గరమ్ హవా!

జంజియాలు. తల్వార్‌లు. లక్ డీ లు. హత్యార్...

బద్‌లా. సఫా ఖతమ్ (దిల్‌మే)

వీధుల్లోంచి పిడుగుల అడుగులు.

ఇనపరాడ్‌లు సైకిల్ ఛెయిన్‌లు- బెల్టులు అయుధాలు

కసి. కక్ష. పగ (మనసులో)

"మార్‌డాలో మాకేలౌడోంకో"

"ఖూన్ కా బద్‌లా ఖూన్"

"సూస్తరేంరా యింకా? లంజె కొడుకులను కసకస పొడుపుండ్రి"

"నుస నుస నరుకుండ్రి"

నగరం నట్ట నడి వీధిలో మానవతకి ఫాంసీ!

ఎట్మాస్ఫియర్ పొల్యూషన్.

'మారో'. 'చంపు'. 'ఖూన్‌పీవో'. 'పేగుల్దియ్యి'.

ఉన్మాదం. ఆవేశం. ఆగ్రహం. హింసా ప్రవృత్తి.

హిందువులు × ముస్లిములు + కుమ్ములాట = హాహాకారాలు.

హత్యార్‌కేహాల్ × ఆయుధ పాణులు ÷ రాబందుల రెక్కల చప్పుడు = మానవ నిద్ర.

ఏడుపులు "అమ్మో...!" "అల్లా..."

పెడబొబ్బలు "అయ్యో..." "యాఅల్లా..."

కన్నీళ్ళ వర్షం! రక్తం వాగులు! పగిలిన తలలు, విరిగిన కాళ్ళు, చేతులు, నడుములు, భయానక్.

గుడి గంటల నిస్సత్తువలో పడమటి గోడకి కన్నం... మాన వారుణిమ.

నీలివ్యాన్స్. విజిల్స్. ఎర్రటోపీలు. ఖాకీ బట్టలు. లాఠీలు. తుపాకులు. బూట్ల టకటక...

జనం తలలు. లాఠీల మారణ నాట్యం

జనం ఛాతీలు. ఇనప బూట్లు.

జనం వీపులు. బాయ్‌నెట్లు.

అరె! యేరీ? లిటరరీ ఫ్రెండ్సెక్కడ? వెళ్ళిపోయారా స్నేహితులారా సెలవనకండానే నన్నొదిలేసి?

గల్లీ. గలీజు గుండా నేను. కాళ్ళు ముందుకు కళ్ళు వెనక్కి... నో ఆరాటం. నో పోరాటం. సైలెన్స్!

నో సంచలనం నో సంరంభం. అవాజ్ నహీ నహీ!!

మైకులు. నోళ్ళు. కర్ఫ్యూ!!!

సాయంత్రపు ఉక్కు కౌగిటిలో (అ) భాగ్య నగరం.

ఆకాశవాణి. ప్రాంతీయ వార్తలు... మత కలహం... కర్ఫ్యూ... పి. సి. హెచ్చరిక... జాతీయ భద్రతా చట్టం... రూమీ టోపీ పార్టీ నాయకుడి అరెస్టు... ఎర్రబొట్టు పార్టీ నాయకుడి అరెస్టు... వంద మంది కస్టడీ ... ఛీఫ్ మినిస్టర్ ప్రకటన... హోమ్ మినిస్టర్ 'సమ్' దర్శన... ప్రశాంతత... సమాప్తం.

వెలుగును మింగిన చీకటి.

స్ట్రీట్ లైట్స్. సిగ్గు. నుగ్గు.

మేడ. ఫ్లోరసెంట్. పురుగులు.

పెంకుటిల్లు. హరికేన్ లాంతరు. దోమలు.

గుడిసె. బు (గు)డ్డి దీపం. ఉసిళ్ళు.

తెరచిన నోళ్ళు. కదిలిన వ్రేళ్ళు.

సీడలు. ఆవులింతలు. కునికి పాట్లు.

మంచం. చాప. నేల.

నిద్ర. సీంద్.

—ఈ జంట నగరాలు.

హేమంత శిశిరాలు——

గది. నిద్రకి వెలియై, నే నొంటరినై.

హృది. వ్యథ.

మది, కథ.

ఇమేజస్...సింబల్స్...ఐడియోగ్రామ్స్... మిక్స్‌డ్ డివైస్. న్యూటెక్నిక్. వెరయిటీ. నేచురాలిటీ.

ఓ. కె.

'రైట్.'

కలం. కాయితాలు.

థీమ్?

'మతకలహం.'

వాటెబౌట్ ప్లాట్?

'దారుణ మారణ కాండ'

బ్రెయిన్‌లో రెయిన్‌లా ఆలోచనల బ్రెయిన్...

❋

ఆహ్వానం —మల్లిక్

